# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## **ప్రాంతీయ వార్తలు**

**తేది : 24-05-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన ఢిల్లీలో నీతి ఆయోగ్ 10వ పాలకమండలి సమావేశం జరుగుతోంది.**
2. **భారత్‌లో యోగా ఒక పురాతన సాంప్రదాయమని హోంమంత్రి వి.అనిత అన్నారు.**
3. **రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.**
4. **రైతులుతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.**
5. **ప్రధానమంత్రి నరేంద్రమోదీ "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ప్రసారమవుతుంది.**
6. **రాష్ట్రంలో ఈరోజు జరిగిన వేరువేరు ప్రమాద ఘటనలలో 8మంది మృతి చెందారు.**

==========================

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన ఢిల్లీలో నీతి ఆయోగ్ 10వ పాలకమండలి సమావేశం జరుగుతోంది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌లతో పాటు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కాగా.. ఈ సమావేశం వికసిత భారత్ -2047లో రాష్ట్రాల అభివృద్ధి అనే ఇతివృత్తంతో జరుగుతోంది. ఇందులో స్వర్ణాంధ్ర-2047 దార్శనిక పత్రానికి సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివరించారు.

--------------------------

భారత్‌లో యోగా ఒక పురాతన సాంప్రదాయమని అని హోంమంత్రి వి.అనిత అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం మాసోత్సవాల్లో భాగంగా విశాఖ పట్నంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామితో కలిసి పాల్గొన్న హోంమంత్రి విశాఖ బీచ్ రోడ్‌లో యోగాసనాలు వేశారు. అనంతరం మంత్రి అనిత పాత్రికేయులతో మాట్లాడుతూ,

వాయిస్ 29 సెకన్లు

అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, వచ్చే నెల 21న విశాఖలో జరిగే యోగా దినోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరవుతారని తెలిపారు. నెలరోజుల పాటు రాష్ట్రంలో యోగ అవగహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలుపుతూ,

వాయిస్ 22 సెకన్లు

---------------------------

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఏలూరులో పర్యటించిన ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉద్యాన పంటలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం కోకో రైతులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

వాయిస్ 30 సెకన్లు

---------------------------

పోలవరం ఎడమ కాలువ, హంద్రీ-నీవా, వెలిగొండ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసేందుకు అదనపు యంత్ర పరికరాలు, సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయం నుంచి ప్రాజెక్టు అధికారులతో మంత్రి నిన్న దృశ్య మాధ్యమం ద్వారా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాజెక్టు పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, లక్ష్యానికి అనుగుణంగా పనుల పూర్తిచేసేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

---------------------------

కర్ణాటకలోని బెంగళూరులో కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ అధ్యక్షతన దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ శాఖ మంత్రుల సమావేశాన్ని ఈ రోజు నిర్వహిస్తున్నారు. రాబోయే పదేళ్లకు సరిపడా విద్యుత్ అవసరాలు, ఉత్పత్తిపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, పుదుచ్చేరి విద్యుత్ శాఖ మంత్రులు హాజరుకాగా, దృశ్య మాధ్యమ విధానంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులుతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

---------------------------

ఆపరేషన్ సిందూర్ విజయానికి మద్దతుగా, భారత సైనికుల పరాక్రమానికి దేశం గౌరవ వందనం తెలుపుతోంది. సాయుధ దళాలకు సంఘీభావంగా, ఆకాశవాణి వార్తా విభాగం ప్రత్యేక కథనాన్ని అందిస్తోంది. ఇందులో భాగంగా కార్గిల్ విజయంలో కీలక పాత్ర పోషించిన విక్రమ్ బాత్రా గురించి ఈ రోజు తెలుసుకుందాం.

వాయిస్ … 40 సెకన్లు

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్ మనసులోని మాట" కార్యక్రమం 122వ సంచిక రేపు ఉదయం 11 గంటలకు ప్రసారమవుతుంది.

మన్ కీ బాత్ తెలుగు అనువాదం ప్రధాని ప్రసంగం అయిన వెంటనే ఒకసారి, రాత్రి 8 గంటలకు మరోసారి ఉభయ తెలుగు రాష్ట్రాలలోని అన్ని ఆకాశవాణి కేంద్రాల ద్వారా ప్రసారమౌతుంది.

---------------------------

రాష్ట్రంలో ఈరోజు జరిగిన వేరువేరు ప్రమాద ఘటనలలో 8మంది మృతి చెందారు. వైఎస్సార్ కడప జిల్లా సీకే దిన్నె మండలం గువ్వలచెరువు వద్ద లారీ, కారు ఢీకొన్న ఘటనలో 5గురు మృతి చెందారని అధికారులు తెలిపారు. క్షతగాత్రులను వైద్య సహాయం కోసం ఆసుపత్రికి తరలించారు.

మరోవైపు విజయవాడలో జరిగిన విద్యుత్ ఘాత ఘటనలో ముగ్గురు మృతి చెందారు. బెంజిసర్కిల్ వద్ద ఉన్న అపార్ట్‌మెంట్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. తీగపై వేసిన వస్త్రాలు తీస్తుండగా, ప్రమాదవశాత్తూ మహిళ విద్యుత్ ఘాతానికి గురైందని పోలీసులు తెలిపారు.

కాగా.. ఈ ప్రమాద ఘటనలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, హోంమంత్రి అనిత, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. మృతుల్లో, చిన్నారులు, మహిళలు ఉండడం బాధాకరమన్నారు. ఈ ఘటనలపై దర్యాప్తు చేయాలని రవాణాశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ అధికారులను ఆదేశించారు.

---------------------------

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర-2025 పేరుతో నెలరోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా తిరుపతి, విజయనగరం, పార్వతీపురం మన్యం, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో యోగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీకాకుళంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

..వాయిస్.. 28 సెకన్లు

---------------------------

రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛత కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర నిధులతో మంజూరైన పరిశుభ్రత వాహనాలను స్థానిక శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌తో కలిసి ఆయన నిన్న ప్రారంభించారు.

వాయిస్ 24 సెకన్లు

=====================